Registered No. HSE/49. [Price : Rs. 0.90 Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 2] HYDERABAD, THURSDAY, MARCH 19, 2015.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 19th March, 2015.

L. A. BILL NO. 2 OF 2015.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CIVIL COURTS ACT, 1972.

Be it enacted by the Legistature of the State of Andhra Pradesh in the Sixty-Sixth Year of the Republic of India as follows :-

1\. (1) This Act may be called the Andhra Pradesh Civil Courts (Amendment) Act, 2015. Short title, extent and Commencement.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

Amendment of section 16, Act 19 of 1972.

2. In the Andhra Pradesh Civil Courts Act, 1972 (hereinafter referred to as the principal Act), in section 16,-

(i) in sub-section (1), for the words "which exceeds rupees ten lakhs" the words "which exceeds rupees fifteen lakhs" shall be substituted;

(ii) in sub-section (2), for the words "which exceeds rupees one lakh but does not exceed rupees ten lakhs" the words "which exceeds Rupees Three lakhs but does not exceed rupees fifteen lakhs "shall be substituted;

(iii) in sub-section (3), for the words "which does not exceed rupees one lakh", the words "which does not exceed rupees three lakhs" shall be substituted.

Amendment of section 17.

3. In the principal act, in section 17, in sub-section (1), in clause (ii), in sub-clause (a), for the words "not more than rupees five lakhs," the words "not more than rupees ten lakhs", shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

According to the provisions of section 16 of the Andhra Pradesh Civil Courts Act, 1972, the pecuniary Jurisdiction of a District Judge, a Senior Civil Judge and a Junior Civil Judge is above Rs. 10 lakhs, exceeding Rs. 1 lakh but does not exceed Rs. 10 lakhs and not exceeding Rs. 1 lakh respectively. Further, according to clause (ii) (a) of sub-section (1) of the section 17 of the said Act, an appeal shall lie in a Civil suit or procedure of the court of Senior Civil Judge to the District Court, when the amount or value is not more than five lakhs.

In view of the enhancement of the market value of the immovable properties even in the villages, the basic market value is exceeding Rs. 1 lakh per acre and in the semi- urban areas the market value of the property will exceed Rs. 500/- per square yard. In view of such enhancement of market value there will not be any cases to deal with by the Junior Civil Judge's Courts and all the cases will have to be filed either before the Senior Civil Judge's Courts or District Courts. The District courts are already over burdened with pending cases and the litigant public will have to approach either to the Senior Civil Judge's Courts or District Judge's Courts because of the existing less pecuniary jurisdiction of Junior Civil Judge's Courts which would cause great hardship as it is an additional financial burden on the poor litigant public.

After taking the above said aspects into consideration, the Hon'ble High Court has recommended to the Government to increase the **pecuniary jurisdiction of the Junior Civil Judge's Courts, Senior Civil Judge's Courts and District Courts** and also to raise the limit of the value of subject matter in an appeal to the District Court from Rs. 5 lakhs to 10 lakhs as follows :

| Sl.No. | Name of the Court | Pecuniary Jurisdiction |
|---|---|---|
| 1. | Junior Civil Judge's Courts | Up to Rs. 3 lakhs |
| 2. | Senior Civil Judge's Courts | Above Rs. 3 lakhs up to Rs. 15 lakhs |
| 3. | District Courts | Above Rs. 15 lakhs |

Accordingly, the Government have decided to amend sections 16 and 17 of the Andhra Pradesh Civil Courts Act, 1972 suitably.

This Bill seeks to give effect to the above decisions.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (3) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation is thus of normal type and mainly intended to cover matters of procedure.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2015, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, మార్చి 19వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 2వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ సివిలు న్యాయస్థానముల చట్టము, 1972ను, ఇంకనూ సవరించుటకైన బిల్లు

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ సివిలు న్యాయస్థానముల (సవరణ) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి విస్తరించును.

(3) ఇది రాష్ట్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

16వ పరిచ్ఛేదము నకు సవరణ. 1972లోని 19వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ సివిలు న్యాయస్థానముల చట్టము, 1972లోని 16వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (1)లో, "పది లక్షల రూపాయలకు మించిన" అను పదములకు బదులుగా "పదిహేను లక్షల రూపాయలకు మించిన" అను పదములను ఉంచవలెను ;

(ii) ఉప-పరిచ్ఛేదము (2)లో, "ఒక లక్ష రూపాయలకు మించి, అయితే పది లక్షల రూపాయలకు మించని" అను పదములకు బదులుగా "మూడు లక్షల రూపాయలకు మించి, అయితే పదిహేను లక్షల రూపాయలకు మించని" అను పదములను ఉంచవలెను ;

(iii) ఉప-పరిచ్ఛేదము (3)లో, "ఒక లక్ష రూపాయలకు మించని", అను పదములకు బదులుగా "మూడు లక్షల రూపాయలకు మించని" అను పదములను ఉంచవలెను.

17వ పరిచ్ఛేదము నకు సవరణ.

3. ప్రధాన చట్టము యొక్క 17వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో, ఖండము (ii) యొక్క ఉప-ఖండము (ఎ)లో " ఐదు లక్షల రూపాయలకు మించని" అను పదములకు బదులుగా "పది లక్షల రూపాయలకు మించని" అను పదములను ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ సివిలు న్యాయస్థానముల చట్టము, 1972 యొక్క 16వ పరిచ్ఛేదపు నిబంధనలననుసరించి, వరుసగా జిల్లా న్యాయాధీశుని ఆర్థిక పరిధి పది లక్షల రూపాయలకు మించియు, సీనియరు సివిలు న్యాయాధీశుని ఆర్థిక పరిధి ఒక లక్ష రూపాయలకు మించి అయితే పది లక్షల రూపాయలకు మించనిదిగాను మరియు జూనియరు సివిలు న్యాయాధీశుని ఆర్థిక పరిధి ఒక లక్ష రూపాయలకు మించకుండా ఉన్నది. అంతేకాక, సదరు చట్టము యొక్క 17వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ii) (ఎ)కు గల వినాయింపు ననుసరించి, మొత్తము లేక విలువ ఐదు లక్షల రూపాయలకు మించనపుడు, సివిలు దావాలోగాని లేక సీనియరు సివిలు న్యాయాధీశుని ప్రక్రియపై జిల్లా న్యాయాధీశునికి అపీలు చేసుకొనవచ్చును.

స్థిరాస్తుల మార్కెటు విలువ పెరిగినందున గ్రామాలలోనే ప్రథమత: ఎకరాకు ఒక లక్ష రూపాయలకు మించి ఉన్నది. పాక్షికంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతాలలో చదరపు గజమునకు రూ. 500/-లకు మించి ఉన్నది. అందువలన, జూనియరు సివిలు న్యాయాధీశుల న్యాయస్థానముల ఆర్థిక పరిధిలో కేసు లేవీ దాఖలు కావడం లేదు. పైగా కేసులన్నీ సీనియరు సివిలు న్యాయాధీశుని సమక్షమునగాని లేదా జిల్లా న్యాయాధీశుని న్యాయస్థానములలోనే దాఖలు చేయవలసి వస్తున్నది. పెండింగు కేసుల మూలంగా జిల్లా న్యాయస్థానములపై ఇప్పటికే అధిక భారం పడుతున్నది. జూనియరు సివిలు న్యాయాధీశుల న్యాయస్థానముల ఆర్థిక పరిధి తక్కువగా వున్నందున, కక్షిదారులు సీనియరు సివిలు న్యాయాధీశుల లేదా జిల్లా న్యాయాధీశుల న్యాయస్థానములను ఆశ్రయించవలసి వస్తున్నది. అందుచేత పేద కక్షిదారులపై అదనపు ఆర్థిక భారంపడటం వలన వారు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నది.

పై విషయాలను పరిశీలించిన మీదట, జూనియరు సివిలు న్యాయాధీశుల, సీనియరు సివిలు న్యాయాధీశుల మరియు జిల్లా న్యాయస్థానముల ఆర్థిక పరిధులను పెంచుటకును మరియు జిల్లా న్యాయస్థానములకు చేయు అపీలులోని విషయ వస్తువు యొక్క విలువ పరిమితిని ఐదు లక్షల రూపాయల నుండి పది లక్షల రూపాయలకు పెంచుటకు గౌరవనీయ ఉన్నత న్యాయస్థానము ప్రభుత్వమునకు ఈ క్రింది విధంగా సిఫారసు చేసింది :-

| వరుస సంఖ్య | న్యాయస్థానము పేరు | ఆర్థిక పరిధి |
|---|---|---|
| 1. | జూనియరు సివిలు న్యాయాధీశుల న్యాయస్థానములు | రూ. 3 లక్షల వరకు |
| 2. | సీనియరు సివిలు న్యాయాధీశుల న్యాయస్థానములు | రూ. 3 లక్షలకు మించి రూ.15 లక్షల రూపాయల వరకు |
| 3. | జిల్లా న్యాయస్థానములు | రూ. 15 లక్షలకు మించి |

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ సివిలు న్యాయస్థానముల చట్టము, 1972 యొక్క 16వ మరియు 17వ పరిచ్ఛేదములను తగు విధంగా సవరించాలని ప్రభుత్వము నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

**నారా చంద్రబాబు నాయుడు**
ముఖ్యమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(3)లో నిర్ధిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనను జారీ చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

అట్లు జారీ చేయబడిన అధిసూచన చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను. మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయాల కొరకు ఉద్దేశించబడినది.

నారా చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ సివిలు న్యాయస్థానముల (సవరణ) బిల్లు, 2015ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తం గవర్నరుకు సమర్పించవలెను.

**నారా చంద్రబాబు నాయుడు**
ముఖ్యమంత్రి.

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Hyderabad.